రవీంద్రనాథ్ తొలిరోజు దీక్షలో పాల్గొన్న 9 ఏళ్ల అమ్మాయి పేరు ఏమిటి?

గ్రూప్స్ ప్రత్యేకం

తెలంగాణ ఉద్యమ చరిత్ర

1. **కింది వాక్యాలను పరిశీలించండి.**
   1. 1969 ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ నినాదం ఇవ్వడం ఇదే తొలిసారి
   2. పద్మారావు తన ప్రసంగంలో 12 ఏళ్ల నుంచి తెలంగాణ రక్షణలనే సాధించుకోలేని మీరు ప్రత్యేక తెలంగాణను ఎట్లా సాధించుకోగలరని ఆందోళన కారులకు సవాలు విసిరారు

   పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
   ఎ) 1 సరైనది బి) 2 సరైనది
   సి) 1, 2 సరైనవి
   డి) పైవేవీ సరైనవి కావు జవాబు : ఎ

వివరణ : 1968, డిసెంబర్ 30న కొత్తగూడెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల 'ప్రవేశోత్సవ సభలో శాసనసభ మండలి అధ్యక్షుడు పిడత రంగారెడ్డి తెలంగాణ ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు జే చొక్కారావు పాల్గొన్నారు. వీరి రాకతో తెలంగాణ హక్కుల రక్షణ సమితి' ఊరేగింపు ప్రదర్శనలు చేసి 'ప్రత్యేక తెలంగాణ' నినాదాలు ఇచ్చారు. 1969 ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ నినాదం ఇవ్వడం ఇదే తొలిసారి.

- తెలంగాణ హక్కుల రక్షణ సమితి ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షుడు కొండల్‌రావు 'తెలంగాణ వారి కోసం రిజర్వ్ చేసిన ఉద్యోగాల్లో నియమాలకు విరుద్ధంగా నాన్ ముల్కీలను నియమించారు. వారిని తొలగించి ఈ ఉద్యోగాల్లో తెలంగాణ వారిని నియమించాలి' అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
- 'ఈ సందర్భంలో చొక్కారావు తన ప్రసంగంలో 12 ఏళ్లనుంచి తెలంగాణ రక్షణలనే సాధించుకోలేని మీరు ప్రత్యేక తెలంగాణ ఎట్లా సాధించుకోగలరని' ఆందోళనకారులకు సవాలు విసిరారు. ఈ మాటలు తెలంగాణ వాదులను రెచ్చగొట్టాయి.

2. **కింది వాక్యాలను పరిశీలించండి.**
   1. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌లోని నాన్-ముల్కీలను తొలగించాలని డిమాండ్ చేస్తూ 1969, జనవరి 10న పోటు కృష్ణమూర్తి పాల్వంచలో ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించాడు
   2. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎటువంటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని మల్లికార్జున్ విద్యార్థులకు పిలుపునిచ్చాడు. తెలంగాణ కార్యాచరణ సమితి కార్యకలాపాలను ఉస్మానియా కాలేజీ కేంద్రంగా నడిపారు

   పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
   ఎ) 1 సరైనది బి) 2 సరైనది
   సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
   జవాబు : సి

వివరణ :
1) కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌లోని నాన్ ముల్కీలను తొలగించాలని డిమాండ్ చేస్తూ 1969, జనవరి 10న పోటు కృష్ణమూర్తి పాల్వంచలో ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు
2) ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎటువంటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని మల్లికార్జున్ విద్యార్థులకు పిలుపునిచ్చాడు. తెలంగాణ కార్యాచరణ సమితి కార్యకలాపాలను ఉస్మానియా కాలేజీ కేంద్రంగా నడిపారు

3. **రవీంద్రనాథ్ తొలిరోజు దీక్షలో పాల్గొన్న 9 సంవత్సరాల అమ్మాయి పేరు ఏమిటి?**
   ఎ) అనురాధ బి) అనూష
   సి) రమ్య డి) సుమలత
   జవాబు : ఎ

వివరణ : రవీంద్రనాథ్ తొలిరోజు దీక్షలో కవిరాజమూర్తి (మున్సిపల్ వైస్‌చైర్మన్), అనురాధ అనే 9 సంవత్సరాల అమ్మాయి పాల్గొన్నారు. ఈ దీక్షకు మద్దతుగా తెలంగాణ రక్షణల ఉద్యమ సమితి అధ్యక్షుడు టీ పురుషోత్తమరావు, ప్రధాన కార్యదర్శి సంగంరెడ్డి, ఖమ్మం పట్టణ శాసన సభ్యుడు రజబ్ అలీ, వరంగల్ మున్సిపల్ కౌన్సిలర్ భగవాన్ దాస్ (సీపీఐ), ఇతర నాయకులు దీక్షలో పాల్గొన్నారు.

4. **జస్టిస్ పి. జగన్మోహన్‌రెడ్డి, ఆవుల సాంబశివరావులతో కూడిన డివిజన్ బెంచ్ ఏపీఎస్ఈబీలో ముల్కీ రూల్స్ వర్తించవని ఎప్పుడు తీర్పునిచ్చింది?**
   ఎ) 1969, మార్చి 8 బి) 1969, మార్చి 9
   సి) 1969, మార్చి 7 డి) 1969, మార్చి 10
   జవాబు : సి

వివరణ : 1968, ఏప్రిల్ 30న విడుదలైన జీవోను ప్రభుత్వం కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌లో అమలు చేయడంతో తొలగించిన నాన్‌ముల్కీ ఉద్యోగులు కేవీ నారాయణరావు ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయించారు. 1969, జనవరి 3న జస్టిస్ అల్లాడి కుప్పు స్వామి 'ముల్కీ రూల్స్ చెల్లుతాయని కానీ ఏపీఎస్ఈబీ అటానమస్ బాడీ అయినందున పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్టం పరిధిలోకి రాదని, కాబట్టి ఈ జీవో అమలు చెల్లదని తీర్పునిచ్చారు'. జస్టిస్ అల్లాడి కుప్పుస్వామి తీర్పు నాన్ ముల్కీలకు అనుకూలంగా రావడంతో ప్రభుత్వం హైకోర్టు డివిజనల్ బెంచ్‌కి అప్పీలు చేసింది. దీన్ని విచారించిన జస్టిస్ పీ జగన్‌మోహన్‌రెడ్డి, ఆవుల సాంబశివరావులతో కూడిన డివిజన్ బెంచ్ 'ఏపీఎస్ఈబీ ముల్కీ రూల్స్ వర్తించవు' అని 1969, మార్చి 7న తీర్పు ఇచ్చింది.

5. **కింది వాక్యాలను పరిశీలించండి.**
   1. 1969, జనవరి 13న వరంగల్‌లోని మేధావులు సమావేశమై 'తెలంగాణ పరిరక్షణల కమిటీ'ని స్థాపించారు
   2. తెలంగాణ పరిరక్షణల కమిటీకి అధ్యక్షుడిగా స్వాతంత్ర్య సమర యోధుడు 'కాటం లక్ష్మీనారాయణ'ను ఎన్నుకొన్నారు

   పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
   ఎ) 1 సరైనది బి) 2 సరైనది
   సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
   జవాబు : బి

వివరణ : 1969, జనవరి 13న హైదరాబాద్‌లోని మేధావులు సమావేశం కోసం 'తెలంగాణ పరిరక్షణల కమిటీ'ని స్థాపించారు

- తెలంగాణ పరిరక్షణల కమిటీకి అధ్యక్షుడిగా స్వాతంత్ర్య సమర యోధుడు 'కాటం లక్ష్మీనారాయణ'ను ఎన్నుకొన్నారు

6. **అఖిలపక్ష సమావేశం (1969, జనవరి 19)లో తీర్మానించిన సరైన వ్యాఖ్య?**
   1. తెలంగాణలో నాన్‌ముల్కీ ఉద్యోగుల స్థానాల్లో అర్హత కలిగిన ముల్కీలను నియమిస్తారు
   2. ఒక వేళ అర్హత ఉన్న ముల్కీలు లభించకపోతే ఈ పోస్టులను ఖాళీగానే ఉంచి అర్హత కలిగిన తెలంగాణ వ్యక్తి లభించిన తర్వాత భర్తీ చేస్తారు
   3. తక్షణమే అఖిలపక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు అమలు చేయడానికి ఇద్దరు సీనియర్ అధికారులను నియమిస్తారు

   పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
   ఎ) 1, 2 సరైనది బి) 1, 3 సరైనది
   సి) 2, 3 సరైనవి డి) పైవన్నీ
   జవాబు : డి

వివరణ : అఖిలపక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు

- ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతంలో నియమించిన ఉద్యోగులందరినీ వెనక్కు పంపి వారి స్థానంలో స్థానికులను నియమించాలి. ఈ విధంగా ఉద్యోగాలు కోల్పోయిన ఆంధ్రా ప్రాంతం వారికి వారి ప్రాంతంలో ఉద్యోగావకాశాలు కల్పించాలి.
- తప్పుడు ముల్కీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు సంపాదించిన వారి విషయంలో విచారణ జరిపించాలి
- ముల్కీ నిబంధనలను ప్రభుత్వ విభాగాలకు కాకుండా స్వయం ప్రతిపత్తిగల సంస్థలకు కూడా వర్తిస్తుంది. ఈ నిబంధనల అమలు మరింతకాలం పొడిగించడానికి కావాల్సిన చర్యలు వెంటనే తీసుకోవాలి
- తెలంగాణ మిగులు నిధుల లెక్కలు తేల్చాలి.
- ఉద్యోగుల సీనియారిటీకి సంబంధించి విషయాల్లో కేంద్ర ప్రభుత్వం, న్యాయస్థానాల నిర్ణయాలను వెంటనే అమలు చేయాలి.
- ఆంధ్రప్రాంతానికి తరలించిన తెలంగాణ మిగులు నిధుల లెక్కలు తీసి ఆ నిధులను తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం ఉపయోగించాలి.
- రాజధాని అయిన హైదరాబాద్ నగరంలో విద్యా వసతులను విస్తరించేలా చేయాలి

7. **1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఖమ్మంలో ప్రారంభమైన దీక్షకు సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి.**
   1. అన్నాబత్తుల రవీంద్రనాథ్ 1969, జనవరి 9న ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాడు
   2. ఖమ్మం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కవిరాజ మూర్తి కూడా నిరాహార దీక్షలో పాల్గొన్నారు

   పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
   ఎ) 1 సరైనది బి) 2 సరైనది
   సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
   జవాబు : బి

వివరణ : ఖమ్మం నగరంలో 1969, జనవరి 8న.. ఉ.11 నుంచి మధ్యాహ్నం 2 వరకు ఊరేగింపు జరిగింది. ఈ ఊరేగింపులో నాన్ ముల్కీలు వెళ్లిపోండి. తెలంగాణ రక్షణలు అమలు చేయాలని అనే నినాదాలు మార్మోగాయి. 1969, జనవరి 4న తెలంగాణ రక్షణ అమలు కోసం ఖమ్మంలోని గాంధీచౌక్ దగ్గర అన్నాబత్తుల రవీంద్రనాథ్ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిరు. అన్నాబత్తుల రవీంద్రనాథ్ తొలిరోజు ఆమరణ నిరాహార దీక్షలో కూర్చొన్న వ్యక్తి ఖమ్మం మున్సిపల్ వైస్ చైర్మన్ కవిరాజ మూర్తి

8. **ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోతే గానీ తెలంగాణ ప్రజలకు విముక్తి లేదు. ఇది ఇలా జరగనంత వరకు వారు కేంద్ర నాయకత్వానికి బానిసలుగా ఉన్న ఆంధ్రులకు బానిసలుగా ఉండిపోవడం జరుగుతుంది. బానిసలుగా జీవించడం కంటే మరణమే మేలని ప్రసంగించింది ఎవరు?**
   ఎ) మర్రిచెన్నారెడ్డి
   బి) బెజవాడ రాజగోపాలరెడ్డి
   సి) కేవీ రంగారెడ్డి డి) ఎవరూకాదు
   జవాబు : సి

వివరణ : మే 1న చార్మినార్ దగ్గర కేవీ రంగారెడ్డి చరిత్రాత్మకమైన ప్రసంగం

- 1969, మే 1న చార్మినార్ దగ్గర ఉన్న ఒక న్యాయవాది భవనంపై నుంచి కేవీ రంగారెడ్డి ప్రసంగిస్తూ ఎన్నో కష్టాలను అనుభవించిన తరువాత నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నారు.
- భూలోక స్వర్గాన్ని సృష్టిస్తామని ఆంధ్ర నాయకులు హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టారు. ఏపీ నుంచి విడిపోతే గానీ తెలంగాణ ప్రజలకు విముక్తి లేదు. ఇది ఇలా జరగనంత వరకు వారు కేంద్ర నాయకత్వానికి బానిసలుగా ఉన్న ఆంధ్రులకు బానిసలుగా ఉండిపోవడం జరుగుతుంది. బానిసలుగా జీవించడం కంటే మరణమే మేలు అని కేవీ రంగారెడ్డి ప్రసంగించారు.

9. **కింది వాటిలో సరైనది గుర్తించండి.**
   నిశ్చితం (ఎ) – మర్రి చెన్నారెడ్డి జూన్ 17న 'తెలంగాణ మహిళా దినం' నిర్వహించాలని పిలుపునిచ్చాడు
   కారణం (ఆర్) – 1969, జూన్ 18న ఢిల్లీలో జరుగుతున్న 'కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశం ఎజెండాలో' తెలంగాణ అంశంపై చర్చ ఉండటంతో మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని భావించారు
   ఎ) (ఎ), (ఆర్) సత్యం,
   (ఎ) కి (ఆర్) సరైన వివరణ
   బి) (ఎ), (ఆర్) సత్యం, (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
   సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
   డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం
   జవాబు : ఎ

వివరణ : జూన్ 18న ఢిల్లీలో జరుగుతున్న 'కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశం' ఎజెండాలో తెలంగాణ అంశంపై చర్చలో మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని, జూన్ 16న తెలంగాణ బంద్‌తో పాటు, జూన్ 17న తెలంగాణ మహిళా రోజు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

10. **కింది వాక్యం ఎవరి గురించి ప్రస్తావించారు?**
    - 1969లో తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన మొదటి వ్యక్తిగా చరిత్రలో పేరు సంపాదించారు. 'తెలంగాణ సాధన సమితి'లో సభ్యునిగా కొనసాగారు. మండల్ కమిషన్ సిఫారసులను రాజీవ్ గాంధీ వ్యతిరేకించినందుకు కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకున్నారు. తుది శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారు. 2012, సెప్టెంబర్ 21న జలదృశ్యం (నివాసం)లో ఈయన కన్నుమూశారు.

    ఎ) కొండా వెంకట రెడ్డి
    బి) టీ అంజయ్య
    సి) వందేమాతరం రామచంద్రరావు
    డి) కొండా లక్ష్మణ్ బాపూజీ
    జవాబు : డి

వివరణ : కొండాలక్ష్మణ్ బాపూజీ (1915–2012)

- 1915, సెప్టెంబర్ 27న ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో జన్మించారు. ఈయన నివాసాన్ని జలదృశ్యం అంటారు. ఈయన భారత స్వాతంత్ర్య సమరయోధుడు. 1931లో మహాత్మాగాంధీని కలిశారు. గాంధీజీ ప్రభావంతో 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. 1969లో తెలంగాణ కోసం మంత్రిపదవికి రాజీనామా చేసిన మొదటి వ్యక్తిగా చరిత్రలో పేరు సంపాదించారు. తెలంగాణ సాధన సమితిలో సభ్యునిగా కొనసాగారు. మండల్ కమిషన్ సిఫారసులను రాజీవ్ గాంధీ వ్యతిరేకించినందుకు బాపూజీ కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకున్నారు. బాపూజీ తుదిశ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారు. 2012, సెప్టెంబర్ 21న జలదృశ్యంలో కన్నుమూశారు.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

బీవోబీలో...

బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ)లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 518
- **పోస్టులు:** సీనియర్ మేనేజర్, మేనేజర్, ఆఫీసర్. చీఫ్ మేనేజర్ తదితరాలు
- **విభాగాలు:** ఐటీ, ట్రేడ్ అండ్ ఫారెక్స్, రిస్క్ మేనేజ్‌మెంట్, సెక్యూరిటీ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 11
- **వెబ్‌సైట్:** www.bankofbaroda.co.in

పోర్ట్ అథారిటీలో...

వీవో చిదంబరనార్ పోర్ట్ అథారిటీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 18
- **పోస్టులు:** కన్సల్టెంట్, అసోసియేట్ కన్సల్టెంట్, జూనియర్ ప్రొఫెషనల్ ఇంటర్న్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** మార్చి 20
- **వెబ్‌సైట్:** www.vocport.gov.in

ఎన్‌టీపీసీలో...

ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో కింది మెడికల్ ప్రొఫెషనల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 81
- **పోస్టులు:** జీడీఎంవో, ఫిజిషియన్, ఈఎన్‌టీ, రేడియాలజిస్ట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 27
- **వెబ్‌సైట్:** www.ntpc.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: కరెంట్ అఫైర్స్, జనరల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

గ్రూప్స్ ప్రత్యేకం

కరెంట్ అఫైర్స్

ఎవరి కాలంలో క్రిప్స్ మిషన్ ఇండియాకు వచ్చింది?

1. **'నేను ఒంటరిగా వచ్చాను.. ఒంటరిగా వెళ్తాను' అని అన్న మొఘల్ పాలకుడు?**
   1. అక్బర్ 2. బాబర్
   3. ఔరంగజేబ్
   4. బహదూర్‌షా జాఫర్
2. **మలి మొఘలుల్లో చివరి పాలకుడు?**
   1. రెండో బహదూర్‌షా
   2. రెండో అలంఘీర్
   3. రెండో షా ఆలం
   4. అహ్మద్ షా
3. **నాదిర్ షా ఎవరి పరిపాలనా కాలంలో భారతదేశంపై దండయాత్ర చేశాడు?**
   1. మహ్మద్ షా 2. అహ్మద్ షా
   3. ఫరూక్ సియర్ 4. జహాంగీర్ షా
4. **ఎర్రకోట శిల్పి ఎవరు?**
   1. ఉస్తాద్ పిరా 2. ఉస్తాద్ ఇసా
   3. మహ్మద్ షా 4. హమీద్
5. **'నూరు యుద్ధాల వీరుడు' అనే బిరుదు ఎవరికి ఉంది?**
   1. బాబర్
   2. రాణా సంగ్రామ్ సింగ్
   3. దౌలత్ ఖాన్ లోడీ
   4. ముజఫర్ షా
6. **కింది వాటిలో తాజ్‌మహల్ కట్టడాన్ని పోలి ఉన్నది ఏది?**
   1. అక్బర్ సమాధి
   2. జహాంగీర్ సమాధి
   3. హుమయూన్ సమాధి
   4. బీబీకా మక్బారా
7. **దేశంలో ఫిరంగి దళాన్ని మొదటిసారి ఉపయోగించినవారు?**
   1. తైమూర్ 2. బాబర్
   3. షేర్‌షా సూరి 4. అల్లాఉద్దీన్ ఖిల్జీ
8. **కింది వాటిలో అక్బర్ నిర్మాణం కానిది?**
   1. పురాణా ఖిల్లా 2. ఆగ్రా కోట
   3. లాహోర్ కోట
   4. పైవేవీ కావు
9. **ఔరంగజేబ్ గోల్కొండను జయించిన సంవత్సరం?**
   1. 1687 2. 1787
   3. 1691 4. 1685
10. **అక్బర్ కాలంలో పర్షియా భాషలోకి తర్జుమా చేసిన మహాభారతాన్ని ఏమంటారు?**
    1. మహాభారత్ నామా
    2. ఇక్బాల్ నామా
    3. రజబ్ నామా
    4. సకినత్- ఉల్- ఔలియా
11. **మూడో పానిపట్ యుద్ధం జరిగిన నాటికి మొఘల్ చక్రవర్తి ఎవరు?**
    1. రెండో అలంఘీర్
    2. రెండో బహదూర్ షా
    3. రెండో షా ఆలం
    4. పై ఎవరూ కాదు
12. **జిజియా పన్నును మళ్లీ రద్దు చేసిన మొఘల్ చక్రవర్తి?**
    1. ఫరూక్ సియర్
    2. ఒకటో బహదూర్ షా
    3. మహ్మద్ షా
    4. రెండో బహదూర్ షా
13. **కింది వాటిలో సరిగా జతపరచనిది?**
    1. బాబర్- కాబూల్
    2. హుమాయూన్-ఢిల్లీ
    3. అక్బర్- సికింద్రా
    4. జహాంగీర్-కాందహార్
14. **మొఘల్ చక్రవర్తులను కాలక్రమంలో అమర్చండి?**
    ఎ. ఔరంగజేబ్
    బి. రెండో బహదూర్ షా
    సి. బాబర్
    డి. రెండో అలంఘీర్
    1. ఎ, సి, డి, బి 2. బి, డి, ఎ, సి
    3. సి, ఎ, డి, బి 4. డి, బి, ఎ, సి
15. **ఈస్ట్ ఇండియా ప్రారంభమైనప్పుడు భారతదేశ పాలకుడు?**
    1. ఔరంగజేబ్ 2. అక్బర్
    3. జహాంగీర్ 4. హుమయూన్

సమాధానాలు			
1. 4	2. 1	3. 1	4. 4
5. 2	6. 4	7. 2	8. 4
9. 1	10.3	11.3	12.2
13.4	14.3	15.2	

1. **కింది వాటిలో సరైనవి ఏవి?**
   1. డల్హౌసీ-1857 తిరుగుబాటుకు కారణం
   2. కర్జన్-వందేమాతర ఉద్యమానికి కారణం
   3. రిప్పన్-ఇల్బర్ట్ బిల్లు వివాదం
   4. లార్డ్ హేస్టింగ్స్- 1818లో పీష్వా పదవి రద్దు
   1. 1, 2, 3 2. 2, 3, 4
   3. 1, 2, 3, 4 4. 1, 4
2. **భారతీయుల్లో విద్యా వ్యాప్తికి లక్ష రూపాయలు కేటాయించిన చట్టం ఏది?**
   1. 1773 2. 1793
   3. 1813 4. 1833
3. **జాతీయ కాంగ్రెస్ స్థాపన సమయానికి భారత వైస్రాయ్ ఎవరు?**
   1. రిప్పన్ 2. లిట్టన్
   3. హార్డింజ్ 4. డఫ్రిన్
4. **సైన్య సహకార సంధిని అంగీకరించిన మొదటి స్వదేశీ పాలకుడు ఎవరు?**
   1. హైదరాబాద్ నిజాం
   2. మొఘల్ చక్రవర్తి
   3. అయోధ్య నవాబు 4. పీష్వా
5. **బ్రిటిష్ ఇండియాకు ఆఖరి వైస్రాయ్, స్వతంత్ర ఇండియాకు మొదటి గవర్నర్ జనరల్**
   1. లార్డ్ విల్లింగ్‌టన్
   2. లార్డ్ లిన్‌లిత్‌గో
   3. లార్డ్ మౌంట్ బాటన్
   4. లార్డ్ వేవెల్
6. **ఎవరి కాలంలో సైమన్ కమిషన్ ఇండియాకు వచ్చింది?**
   1. లార్డ్ ఇర్విన్ 2. లార్డ్ రీడింగ్
   3. లార్డ్ విల్లింగ్‌టన్ 4. లార్డ్ వేవెల్
7. **ఎవరి కాలంలో కలకత్తా, బాంబే, మద్రాసులో 1865లో హైకోర్టులను స్థాపించారు?**
   1. లార్డ్ లారెన్స్ 2. లార్డ్ కానింగ్
   3. లార్డ్‌మేయో 4. లార్డ్ రిప్పన్
8. **ఏ గవర్నర్ పదవీ కాలంలో విద్య కోసం హంటర్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు?**
   1. బెంటింగ్ 2. కర్జన్
   3. రిప్పన్ 4. హార్డింజ్
9. **స్వతంత్ర ఇండియాకు తొలి, ఆఖరి ఒకే ఒక ఇండియన్ గవర్నర్ జనరల్?**
   1. సి. రాజగోపాలచారి
   2. ఎస్.రాధాకృష్ణన్
   3. నెహ్రూ 4. జె.బి. కృపలాని
10. **1872లో హత్య గావించబడిన వైస్రాయ్ ఎవరు?**
    1. లార్డ్ లారెన్స్ 2. లార్డ్ లిట్టన్
    3. లార్డ్ నార్త్ బ్రూక్ 4. లార్డ్ మేయో
11. **ఎవరి కాలంలో స్వరాజ్ పార్టీ ప్రారంభమైంది?**
    1. లార్డ్ ఇర్విన్ 2. లార్డ్ రీడింగ్
    3. లార్డ్ చేమ్స్‌ఫర్డ్ 4. లార్డ్ వేవెల్
12. **భారతదేశ చరిత్రలో 1871లో ఎవరికాలంలో మొదటిసారి జనాభా లెక్కలు జరిగాయి?**
    1. లార్డ్ ఎల్‌జిన్ 2. లార్డ్ లారెన్స్
    3. లార్డ్ మేయో 4. లార్డ్ రిప్పన్
13. **భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడినప్పుడు ఇండియా వైస్రాయ్ ఎవరు?**
    1. లార్డ్ డఫ్రిన్ 2. లార్డ్ కర్జన్
    3. లార్డ్ లాన్స్‌డౌన్ 4. లార్డ్ రిప్పన్
14. **రెండో ప్రపంచ యుద్ధం ఆరంభం నాటికి దేశంలో వైస్రాయ్ ఎవరు?**
    1. లార్డ్ లిన్‌లిత్‌గో 2. లార్డ్ ఇర్విన్
    3. లార్డ్ వెల్లింగ్‌టన్
    4. లార్డ్ మౌంట్ బాటన్
15. **ప్రాంతీయ భాషా పత్రికల చట్టాన్ని ప్రవేశపెట్టిన వైస్రాయ్ ?**
    1. లార్డ్ రిప్పన్ 2. లార్డ్ లిట్టన్
    3. లార్డ్ కర్జన్ 4. లార్డ్ మింటో
16. **మతతత్వ నియోజకవర్గం పితామహుడిగా ఎవరిని పిలుస్తారు?**
    1. లార్డ్ మింటో 2. లార్డ్ బెంటింగ్
    3. వారన్ హేస్టింగ్స్ 4. రాబర్ట్ క్లైవ్
17. **ఎవరికాలంలో క్రిప్స్ మిషన్ ఇండియాకు వచ్చింది?**
    1. లార్డ్ లిన్‌లిత్‌గో
    2. లార్డ్ మౌంట్ బాటన్
    3. లార్డ్ వేవెల్
    4. లార్డ్ వెల్లింగ్‌టన్
18. **వేవెల్ ప్రభువు తర్వాత వైస్రాయ్ ఎవరు?**
    1. మౌంట్ బాటన్ 2. లిన్‌లిత్‌గో
    3. వెల్లింగ్‌టన్ 4. ఇర్విన్
19. **రౌలత్ చట్టాన్ని అమలు చేసిన వైస్రాయ్?**
    1. హార్డింజ్ 2. లార్డ్ చేమ్స్‌ఫర్డ్
    3. రీడింగ్ 4. మింటో
20. **ఎవరికాలంలో భారతీయ పురాతత్వ పర్యవేక్షణ ఏర్పాటైంది?**
    1. లార్డ్ ఇర్విన్ 2. లార్డ్ రీడింగ్
    3. లార్డ్ కర్జన్ 4. లార్డ్ డఫ్రిక్
21. **ఇండియాలో బ్రిటిష్ సామ్రాజ్యానికి పునాది వేయడానికి కారకుడు?**
    1. వాట్సన్ 2. రాబర్ట్ క్లైవ్
    3. డూప్లెక్స్ 4. వారెన్ హేస్టింగ్స్
22. **1787లో వారెన్ హేస్టింగ్స్ తరువాత ఇండియా గవర్నర్ జనరల్‌గా వచ్చిన వారు?**
    1. లార్డ్ కారన్‌వాలీస్ 2. లార్డ్ వెల్లెస్లీ
    3. లార్డ్ హేస్టింగ్స్ 4. లార్డ్ బెంటింగ్
23. **సివిల్ సర్వీస్‌ను ప్రవేశపెట్టింది?**
    1. వారన్ హేస్టింగ్స్
    2. లార్డ్ కారన్‌వాలీస్
    3. జాన్‌షోర్ 4. లార్డ్ వెల్లెస్లీ
24. **స్వరాజ్ పార్టీ ఏర్పడినప్పుడు వైస్రాయ్ ఎవరు?**
    1. లార్డ్ ఇర్విన్ 2. లార్డ్ కర్జన్
    3. లార్డ్ రీడింగ్ 4. లార్డ్ రిప్పన్
25. **దేశంలో మొదటి పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌ను స్థాపించినది ఎవరు?**
    1. డల్హౌసీ 2. రిప్పన్ ప్రభువు
    3. కర్జన్ 4. లిట్టన్
26. **సిపాయిల తిరుగుబాటు ఎవరి కాలంలో ప్రారంభమైంది?**
    1. లార్డ్ కానింగ్ 2. లార్డ్ మేయో
    3. లార్డ్ రిప్పన్ 4. లార్డ్ ఇర్విన్
27. **ఇండియాలో మొదటి మూడు విశ్వవిద్యాలయాల స్థాపన జరిగినప్పుడు వైస్రాయ్ ఎవరు?**
    1. కానింగ్ 2. మేయో
    3. కర్జన్ 4. రీడింగ్
28. **మొదటి బెంగాల్ గవర్నర్ జనరల్?**
    1. లార్డ్ కానింగ్ 2. వాల్తేర్
    3. వారన్ హేస్టింగ్స్ 4. లార్డ్ మేయో
29. **ఇండియాలో మొదటి టెలిగ్రాఫ్ లైను కలకత్తా నుంచి ఎక్కడి వరకు వేశారు?**
    1. పాట్నా 2. ఆగ్రా
    3. లక్నో 4. ఢిల్లీ
30. **ఇండియాలో మొదటిసారి పోస్టల్ సేవలు ప్రారంభమైన సంవత్సరం?**
    1. 1835 2. 1836
    3. 1837 4. 1838

సమాధానాలు			
1.3	2.3	3. 4	4.1
5.3	6.1	7.1	8.3
9.1	10.4	11.2	12.3
13.1	14.1	15.2	16.1
17.1	18.3	19.2	20.3
21.2	22.1	23.2	24.3
25.1	26.1	27.1	28.3
29.2	30.3		

1. **ఇండియాలో ప్రభుత్వ సేవా వ్యవస్థను ప్రవేశపెట్టినవారు?**
   1. హేస్టింగ్స్ 2. బెంటింగ్
   3. లిట్టన్ 4. కారన్‌వాలీస్
2. **జనరల్ సర్వీస్ ఎన్లిస్ట్‌మెంట్ యాక్ట్ 1856ను ఎవరు ప్రవేశపెట్టారు?**
   1. లార్డ్ డల్హౌసీ 2. లార్డ్ మింటో
   3. లార్డ్ మేయో 4. లార్డ్ కానింగ్
3. **కింది వాక్యాల్లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1858కి సంబంధించనిది ఏది?**
   1. బోర్డ్ ఆఫ్ కంట్రోల్‌ను రద్దు చేయడం
   2. కోర్టు డైరెక్టర్లను ఉంచడం
   3. ఇండియాకు సెక్రటరీ ఆఫ్ స్టేట్‌ను నియమించడం
   4. గవర్నర్ జనరల్ వైస్రాయ్ అని పేరు మార్చడం
4. **ఇండియాలో ఏ ప్రదేశం నుంచి మొదటి రైలు ప్రారంభించారు?**
   1. బాంబే నుంచి థానే వరకు
   2. బాంబే నుంచి ఢిల్లీ వరకు
   3. బాంబే నుంచి నాగపూర్ వరకు
   4. కలకత్తా నుంచి సూరత్ వరకు
5. **ఎవరి కాలంలో ఇండియాకు మొదటి రైలు మార్గం, టెలిగ్రాఫ్ లైన్ ప్రారంభించారు?**
   1. లార్డ్ మింటో